

ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాల్లో మన రెండు జిల్లాలు సత్తా చాటాయి. కృష్ణాజిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవగా, ఇంటర్ మొదటి, రెండో సంవత్సర స్టేట్ టాపర్లు ఎన్టీఆర్ జిల్లాకు చెందినవారే కావడం విశేషం. ఇక మొత్తం ఉత్తీర్ణతలో ఎన్టీఆర్ జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది. ఈసారీ బాలికలే ముందువరుసలో నిలిచారు.



కొండపర్వలో ఎం.శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న భువనేశ్వరి (ఇన్‌సెట్‌లో) సిద్ధమవుతున్న సభా వేదిక

వీర సైనికులై పోరాడండి

టీడీపీ కార్యకర్తలు, యువతకు భువనేశ్వరి దిశానిర్దేశం

- ఎ.కొండూరు, విస్సన్నపేటలో 'నిజం గెలవాలి'
- నేడు తిరువూరులో ముగింపు బహిరంగ సభ

ఎ.కొండూరు/తిరువూరు, ఏప్రిల్ 12 : అవినీతి, అక్రమ, రాక్షసపాలనకు స్వస్తి చెప్పాలని, రాష్ట్ర భవిషత్తు యువత చేతుల్లోనే ఉందని, ఈ యుద్ధంలో కార్యకర్తలు, యువత వీర సైనికులై పోరాడాలని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పిలుపునిచ్చారు. గతంలో చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మృతిచెందిన కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన గుగులోతు బాబ్లా, పోలిశెట్టిపాడు గ్రామానికి చెందిన బొల్లిపోగు నాగరాజు కుటుంబ సభ్యులను 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ఐదేళ్లుగా రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని, ముఖ్యంగా యువత భవిష్యత్తు గాఢాంధకారంలోకి వెళ్లిందన్నారు. ఉన్నతంగా చదువుకుని ఉద్యోగ, ఉపాధి మార్గాలు లేక కూలీలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎ.కొండూరు మండలంలో ఫ్లోరైడ్ వల్ల కిడ్నీ వ్యాధులు సోకి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రాజధాని లేని రాష్ట్రం చేశారని, ప్రభుత్వ ఆస్తులు తాకట్టులో ఉన్నాయన్నారు. త్వరలో హైకోర్టు కూడా తాకట్టు పెడతారని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, మహిళా సాధికారత కోసం ఈ ఎన్నికల్లో ప్రజలు కలిసికట్టుగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయానికి కృషి చేయాలని కోరారు. కాగా, భువనేశ్వరి కుమ్మరికుంట్ల గ్రామానికి రాగానే, ఏఎంసీ మాజీ చైర్మన్ అలవాల రమేశ్‌రెడ్డి, మాధవి దంపతుల ఆధ్వర్యంలో గిరిజనులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు అభ్యర్థి కె.శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ, నాయకులు కృష్ణారెడ్డి, రమేశ్‌రెడ్డి, అబ్బు, మున్నియ్య రాజేశ్వరరావు, పుల్లయ్య చౌదరి, వీరారెడ్డి, నాగపద్మ, జనసేన నేత ఎం.శ్రీనివాసరావు, పుల్లారావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు ఏర్పాట్లు

తిరువూరులో శనివారం జరిగే 'నిజం గెలవాలి' ముగింపు సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తిరువూరు మండలంలోని కాకర్ల, పట్టణంలోని 13వ వార్డులో శనివారం భువనేశ్వరి బాధిత కుటుంబాలను పరామర్శిస్తారు. అనంతరం పట్టణంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. దారా పూర్ణయ్య టౌన్‌షిప్ ప్రాంతంలో వేదికను సిద్ధం చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అన్ని ఏర్పాట్లు చేశారు.

1 టాప్‌లేపారు

ఇంటర్ ఫలితాల్లో కృష్ణా ఫస్ట్, ఎన్టీఆర్ థర్డ్ ప్లేస్

- ఇంటర్ ఫస్ట్, సెకండ్ స్టేట్ టాపర్లు ఇద్దరూ ఎన్టీఆర్ జిల్లావారే..
- కృష్ణాజిల్లాలో 90 శాతం ఉత్తీర్ణత
- ఎన్టీఆర్ జిల్లాలో 87 శాతం ఉత్తీర్ణత
- ఈసారి కూడా బాలికలదే పైచేయి

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : గత ఏడాది ఉమ్మడి జిల్లాలవారీగా ఫలితాలను వెల్లడించిన ఇంటర్మీడియెట్ బోర్డు ఈ ఏడాది కొత్తగా ఏర్పడిన జిల్లాలవారీగా విడుదల చేసింది. రాష్ట్రంలోనే ప్రథమ (కృష్ణాజిల్లా), తృతీయ (ఎన్టీఆర్ జిల్లా) స్థానాలను పక్కపక్క జిల్లాలు సాధించడం విశేషం. కృష్ణాజిల్లా- ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 90 శాతం, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 84 శాతం ఉత్తీర్ణతను సాధించింది. ఇక ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 87 శాతం, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 79 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసుకుంది. రెండు జిల్లాల్లోనూ బాలుర కంటే బాలికలదే పైచేయి.

కృష్ణాజిల్లాలో ఇలా..

కృష్ణాజిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 9,955 మంది బాలురు హాజరవ్వగా, 8,197 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 10,369 మంది హాజరవ్వగా, 8,873 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 20,324 మంది పరీక్షలు రాయగా 17,070 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే, రెండో సంవత్సరం పరీక్షలకు 8,508 మంది బాలురు పరీక్షలు రాయగా, 7,653 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 8,917 మంది పరీక్షలకు హాజరవ్వగా, 8,035 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 17,425 మందికి 15,688 మంది ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్‌లో మొదటి ఏడాది పరీక్షలకు 168 మంది బాలురకు 101 మంది ఉత్తీర్ణులయ్యారు. 501 మంది బాలికలకు 359 మంది పాస్ అయ్యారు. మొత్తం 669 మందికి గాను 460 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్‌లో ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 143 మంది బాలురు హాజరవ్వగా, 81 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 414 మంది హాజరవ్వగా, 350 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 557 మందికి 431 మంది ఉత్తీర్ణులయ్యారు.

ఎన్టీఆర్ జిల్లాలో ఇలా..

ఎన్టీఆర్ జిల్లాలో మొదటి సంవత్సరం పరీక్షలకు 21,217 మంది బాలురు హాజరవ్వగా, 16,558 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 17,090 మంది హాజరవ్వగా, 13,795 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 38,307 మందికి 30,353 మంది ఉత్తీర్ణులయ్యారు. రెండో సంవత్సరం పరీక్షలకు బాలురు 18,892 మంది హాజరవ్వగా, 16,263 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 15,264 మందికి 13,444 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 34,156 మందికి 29,707 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్‌లో మొదటి సంవత్సరం పరీక్షలకు బాలురు 497 మంది హాజరవ్వగా, 219 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 521 మందికి 380 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 1,018 మందికి 599 మంది ఉత్తీర్ణులయ్యారు. రెండో సంవత్సరం పరీక్షలకు బాలురు 333 మందికి 196 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 370 మందికి 297 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 703 మందికి 493 మంది ఉత్తీర్ణత సాధించారు.

ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణత

- ప్రభుత్వ కళాశాలలకు సంబంధించి కృష్ణాజిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరానికి

- మిగతా 6లో

కార్మికుల పిల్లలు.. స్టేట్ టాపర్లు..



పి.మేఘన 467/470



కె.ప్రసన్న 466/470

ఒకరు.. ఇంటర్ మొదటి సంవత్సరంలో, మరొకరు.. రెండో సంవత్సరంలో స్టేట్ టాపర్లుగా నిలిచారు. ఇద్దరూ అమ్మాయిలే. మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే. ఒకే జిల్లాకు చెందినవారే. పైగా ఇద్దరి తండ్రులు ఆటోనగర్‌లో ఎలక్ట్రీషియన్లుగా పనిచేస్తున్నవారే కావడం విశేషం. పటమటకు చెందిన పెదమల్లు మేఘన ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు 467 మార్కులు సాధించింది. ఆమె తండ్రి ఉదయచంద్రరావు ఆటోనగర్‌లో ఎలక్ట్రీయన్. మేఘనకు చిన్నతనం నుంచి చదువుపై ఆసక్తి ఎక్కువ. ఆటోనగర్‌లో భారీ వాహనాలకు విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటుచేసే ఉదయచంద్రరావు తన కుమార్తె చదువు విషయంలో ఏమాత్రం రాజీ పడకుండా ప్రోత్సహించారు. ఇక ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో టాపర్‌గా నిలిచిన కె.ప్రసన్న 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించింది. ఈమె తండ్రి భాస్కరరావు కూడా ఆటోనగర్‌లో ఎలక్ట్రీషియనే. ఈ ఇద్దరూ బెంజిసర్కిల్‌లో నారాయణ ఐఐటీ ఈసీ ఏసీ బాలికల క్యాంపస్‌లో చదువుతున్నారు. వీరిని ఆర్జీఎం శ్రీనివాసరెడ్డి, ఏజీఎం వినయ్ అభినందించారు.

ఈవీఎంలు వచ్చేశాయ్..

- కలెక్టర్, రాజకీయ పార్టీల సమక్షంలో ర్యాండమైజేషన్
- బాక్సులన్నీ ఆర్టీసీ డీజీటీలలో స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలింపు

పక్కాగా నిర్వహించాం : ఎన్టీఆర్ కలెక్టర్ ఢిల్లీరావు

- 6లో..

ఇండియన్ బ్యాంక్ | ALLAHABAD

మొఘల్‌రాజపురం బ్రాంచి, డీ.నెం. 40-9-32, ఆచార్య రంగా నగర్, నలంద విద్యానికేతన్ ఎదురు, బెంజిసర్కిల్ దగ్గర, విజయవాడ-520010

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

APPENDIX- IV-A" [See proviso to rule 6(2) & 8 (6)]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్స్ ఇండియన్ బ్యాంక్ వారికి 1) మెస్సర్స్ మహదీ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆఫీస్ అడ్రస్: డి.నెం. 1-2, కేసర గ్రామం & గ్రామ పంచాయితీ, కంచికచర్ల మండలం, కృష్ణా జిల్లా. 2) శ్రీ మొహమ్మద్ మోయిన్ పాషా (మేనేజింగ్ డైరెక్టర్), తండ్రి : మొహమ్మద్ అల్లీమియా, హౌస్ నెం. 18-10/2-6, కేదారేశ్వరపేట, 7వ లైన్, విజయవాడ (అర్బన్) కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520003. 3) శ్రీమతి రజియాబానో (డైరెక్టర్), భర్త : మోయిన్ పాషా, హౌస్ నెం. 18-10/2-6, కేదారేశ్వర పేట, 7వ లైన్, విజయవాడ (అర్బన్) కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520003. 4) మొహమ్మద్ మహబూబ్ బాను (హామీదారు), భర్త : అల్లీమియా, హౌస్ నెం. 18-10/2-6, కేదారేశ్వర పేట, 7వ లైన్, విజయవాడ (అర్బన్) కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520003 వారు ది. 10-04-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ. 4,51,31,179/- (అక్షరాల నాలుగు కోట్ల యాభై ఒక్క లక్ష ముప్పై ఒక్క వేయి నూట డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరింత వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి వారిచే లాంఛనాత్మకంగా స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా / ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై తేది 17-05-2024న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) ఇందు మూలముగా సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు

తనఖా పెట్టబడిన ఆస్తి : ఐటమ్ నెం. 1 : శ్రీ మొహమ్మద్ మోయిన్ పాషా గారి పేరిట కృష్ణా జిల్లా, కంచికచర్ల ఎస్.ఆర్.ఓ. అధికార పరిధి, కంచికచర్ల మండలం, కేసర గ్రామం & గ్రామ పంచాయితీ, దగ్గరి డి.నెం. 1-2, ఆర్.ఎస్.నెం. 161-1బి-1 వద్ద ఎకరా 3.17 సెంట్ల విస్తీర్ణంలోని భూమి అందలి ప్రతిపాదించిన నిర్మాణము. సేల్ డీడ్ ప్రకారం హద్దులు : తూర్పు : కంచికచర్ల పొలిమేరలు (అప్రూవ్డ్ ప్లాన్ ప్రకారం రోడ్డు), దక్షిణం : షేక్ కరీం షరీఫ్ గారి ఆస్తి, పడమర : అబ్దుల్ రహీమ్ గారి ఆస్తి, ఉత్తరం : చండోలు వెంకటేశ్వరరావు గారి ఆస్తి.

ఇంతకముందు తాకట్టు రుణభారాలు : లేవు | రిజర్వుధర : రూ. 5,59,60,000/-
ధరావత్తు : 56,00,000/- | బిడ్ పెంపుదల మొత్తం : 1,00,000/-
ఈ-వేలం తేది మరియు సమయం : 17-05-2024 - ఉ. 11 గం. నుండి మ॥ 3.00 ని॥లకు
గమనిక : బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సంతకం సర్టిఫికేట్ అవసరం లేదు)
ప్రాపర్టీ ఐడి నెం. : IDIB6869328009

ఐటమ్ నెం. 2 : శ్రీ మొహమ్మద్ మోయిన్ పాషా గారి పేరిట ఏపి, కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామం & గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 758/2 పార్ట్ వద్ద మొత్తం 1000 చ॥గ॥లలో నిర్మించిన "మహేశ్వరి టవర్స్" నందు అవిభక్త మరియు పేర్కొనబడని జాయింట్ వాటా 25.00 చ॥గ॥ల ఆస్తితో పాటు బ్లాక్ నెం. 2 నందు మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. టి-ఇ, కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్ కొంత వరకు మరియు శూన్యాకాశము కొంత వరకు, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.

ఇంతకముందు తాకట్టు రుణభారాలు : లేవు | రిజర్వుధర : రూ. 22,53,000/-
ధరావత్తు : 2,30,000/- | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-
ఈ-వేలం తేది మరియు సమయం : 17-05-2024 - ఉ. 11 గం. నుండి మ॥ 3.00 ని॥లకు
గమనిక : బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సంతకం సర్టిఫికేట్ అవసరం లేదు)
ప్రాపర్టీ ఐడి నెం. : IDIB6869328009A

ఐటమ్ నెం. 3 : మెషినరీ ఉన్న ప్రదేశం : ఏపి - 521185, కృష్ణా జిల్లా, కంచికచర్ల మండలం, కేసర గ్రామ పంచాయితీ, దగ్గరి డి.నెం. 1-2, ఆర్.ఎస్.నెం. 161-1బి-1 వద్ద మెస్సర్స్ మెహిదీ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి చెందిన మెషినరీ.

ఇంతకముందు తాకట్టు రుణభారాలు : లేవు | రిజర్వుధర : రూ. 62,25,000/-
ధరావత్తు : 6,35,000/- | బిడ్ పెంపుదల మొత్తం : 1,00,000/-
ఈ-వేలం తేది మరియు సమయం : 17-05-2024 - ఉ. 11 గం. నుండి మ॥ 3.00 ని॥లకు
గమనిక : బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సంతకం సర్టిఫికేట్ అవసరం లేదు)
ప్రాపర్టీ ఐడి నెం. : IDIB6869328009B


"ఈ ఆక్షన్ కొరకు బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది & సమయం : ది. 16-05-2024, సా॥ 5.00 గం. వరకు

Prior Encumbrances known to the bank over the property : NIL

** బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC వెబ్ సైట్ (http://ibapi.in) ని సందర్శించాలని సూచించారు. చిరునామా : 225-సి, ఎ.జె.సి. బోస్ రోడ్డు, కోల్‌కతా- 700 020. మరియు లోకల్ చిరునామా : MSTC లిమిటెడ్, 1వ అంతస్తు, జి.వి.ఆర్. టవర్స్, సెయిల్ ఆఫీస్ లోపల, నోవాటెల్ ఎదురుగా, భారతినగర్, విజయవాడ - 520008. ఇ-మెయిల్ : gnjaykumar@ mstcindia.co.in ఫోన్ : నెం. 0866-2581331. ఈ వేలం కోసం పోర్టల్ : IBAPI.in. పోర్టల్ లేదా ప్రాపర్టీ లిస్టింగ్‌కు సంబంధించిన సమాచారం కోసం హెల్ప్ లైన్ నంబర్లు : 011-41106131 సంప్రదించగలరు.

తేది : 12-04-2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్



ఓట్లు.. నోట్లు

జిల్లాలో వైసీపీ ప్రలోభాలపర్వం

- నిన్నటి వరకు వలంటీర్లకు తాయిలాలు
- నేడు ఓటర్లకు బహిరంగంగా డబ్బు పంపకాలు
- బందరులో పాస్టర్లకు ఎర వేస్తున్న అధికార పార్టీ
- గుడివాడలో హారతి కర్పూరంలా డబ్బు పంపిణీ
- పెనమలూరులో ఓ సామాజికవర్గం నేతలకు రూ.లక్షల్లో..
- గన్నవరంలో కుటుంబానికి రూ.10 వేల వరకూ..

సార్వత్రిక ఎన్నికలకు ఇంకా నెల సమయం ఉంది. పార్టీలు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. విపక్ష పార్టీలైతే ప్రచారంలో, ప్రజలను ఆకర్షించడంలో కొత్త పంథాతో ముందుకు సాగుతుండగా, అధికారపక్షమైతే నగదు పంపిణీనే ఓట్లకు వనరుగా మార్చుకుంటోంది. ప్రచారం చేస్తూనే ప్రలోభాలకు గురిచేస్తూ బహిరంగంగానే నగదును పంచేస్తోంది. నిన్నమొన్నటి వరకూ వలంటీర్లను ప్రసన్నం చేసుకుని బహుమతులు, నగదును పంచిన వైసీపీ అభ్యర్థులు తాజాగా ప్రచారంలో ప్రజలకు డబ్బు వెదజల్లుతున్నారు. కులపెద్దలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి వాహనాలు, ఇతరత్రా సౌకర్యాలు కల్పిస్తామని, నియోజకవర్గం మొత్తం తిరగాలంటూ ఖర్చులకు నగదు ముట్టజెబుతున్నారు. వేసుల ద్వారా గుట్టుచప్పుడు కాకుండా డబ్బు చేరాల్సిన చోటకు చేరిపోతోంది.

\- మచిలీపట్నం, ఆంధ్రజ్యోతి

బందరులో కని'కిట్టు'

మచిలీపట్నం నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి పేర్ని కిట్టు ఈసారి ఖర్చుకు వెనకాడకుండా ఇప్పటికే నగదు పంపిణీ ప్రారంభించారు. మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో 50 డివిజన్లు ఉండగా, కార్పొరేటర్లకు, డివిజన్ ఇన్‌చార్జులకు తొలి విడతగా ఐదేసి లక్షల చొప్పున సర్దుబాటు చేసినట్టు సమాచారం. ఆయా డివిజన్లలోని నాయకులు అన్ని పనులు విడిచిపెట్టి వైసీపీకి అనుకూలంగా పనిచేస్తే రూ.20 లక్షల వరకు అందజేస్తామని అభయమివ్వడం గమనార్హం. మండలంలోని 34 పంచాయతీల్లోనూ ఇదే పరిస్థితి. ఓటర్లతో మాట్లాడి వైసీపీకి అనుకూలంగా ఓట్లు వేయాలని చిన్నచిన్న సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. టీడీపీకి ఓటర్లు అనుకూలంగా ఉన్న ప్రాంతాలపై వైసీపీ నాయకులు అధికంగా దృష్టిసారించి, నగదు, మద్యం పంపిణీ చేస్తున్నారు. ఖర్చుకు అసలు వెనుకాడొద్దని వైసీపీ కార్యకర్తలతో ఎమ్మెల్యే పేర్ని నాని చెబుతున్నట్లు సమాచారం. తాజాగా బందరు మండలం పెదపట్నంలోని ఓ చర్చికి రూ.16 లక్షలతో పేర్ని కిట్టు ప్రహరీ నిర్మించడం చర్చనీయాంశమైంది. మూడు రోజుల క్రితం సదరు చర్చి పాస్టర్ల కుటుంబసభ్యులకు గుట్టుచప్పుడు కాకుండా వైసీపీ నాయకులు నూతనవస్త్రాలను పంపిణీ చేసిన విషయం బయటపడింది.

పామర్రులో గుట్టుచప్పుడుగా..

పామర్రు నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ గతంలో డ్వాక్రా సంఘాల సభ్యులకు కుక్కర్లు ఇచ్చారు. ఈ విషయం వివాదాస్పదమైంది. దీంతో వైసీపీ నాయకులు వ్యూహం మార్చి ఓటర్లను ఆకట్టుకునేందుకు వలంటీర్లను ఉపయోగించుకుని నగదు, మద్యం అందించే పనిని గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్నారు.

అవనిగడ్డలో అడ్డగోలుగా..

అవనిగడ్డ నియోజకవర్గంలో ఇటీవల వైసీపీ కార్యకర్తలు, నాయకులు జనసేనలోకి అధికంగా వెళ్తున్నారు. అలాంటివారు పార్టీ మారకుండా ఉండేందుకు తెరవెనుక అనేక విధాలా ప్రలోభ పెడుతున్నారు. అధికారంలో ఉన్నపుడు తమను పట్టించుకోలేదని, ఇప్పుడు మీరు ఏమిచ్చినా మద్దతు తెలియజేసేది లేదంటూ వైసీపీ కార్యకర్తలు, నాయకులు బాహాటంగానే చెబుతున్నారు.

పెనమలూరులో పెత్తనం కోసం..

పెనమలూరు నియోజకవర్గంలో ఆయా సామాజికవర్గాల నాయకులను ఆకట్టుకునేందుకు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేశ్ మంతనాలు జరుపుతున్నారు. ఆయా సామాజికవర్గాల నాయకుల బలాబలాలను అంచనా వేసి రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు అందజేస్తున్నారు. పెడన నుంచి పెనమలూరుకు వలస వెళ్లిన మంత్రి జోగి రమేశ్ అక్కడ ఆయా సామాజికవర్గాల మధ్య విభేదాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారు.

గుడివాడలో హారతి కర్పూరం



హారతి ఇస్తున్న ఓ మహిళకు డబ్బు ఇస్తున్న కొడాలి నాని (ఫైల్)

గుడివాడ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి కొడాలి నాని ప్రచారానికి వెళ్లిన సమయంలో మహిళలు హారతి పడితే వెయ్యి రూపాయల చొప్పున ఇస్తున్నారు. గ్రామంలో ఏదైనా సమస్య పరిష్కరించాలని కోరితే రెండేసి లక్షల చొప్పున తన అనుచరులతో పంపిస్తున్నారు. తమకు వ్యతిరేకంగా, టీడీపీకి అనుకూలంగా ఉన్నవారిని గుర్తించి రూ.10 వేల చొప్పున నగదును ముట్టజెప్పి తమవైపునకు తిప్పుకొంటున్నారు.

గన్నవరంలో ఆనవాయితీ అట..!

గన్నవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ ప్రచారానికి వెళ్లిన సమయంలో నగదు పంచుతున్నారు. ఒక కుటుంబంలో రెండు, మూడు ఓట్లు ఉంటే రూ.5 వేలు లేదా రూ.10 వేల చొప్పున గుట్టుచప్పుడు కాకుండా పంచుతున్నారు. ఈ ఆనవాయితీ ఇప్పటిది కాదని, ఎన్నాళ్లనుంచో కొనసాగుతోందని చెబుతూ నగదు ఇస్తున్నారు. ఎన్నికలు దగ్గరపడిన సమయంలో ఇంటింటికీ తిరిగి మళ్లీ డబ్బు అందజేస్తామంటున్నారు.

నీదే కులం.. నీ కులపోళ్లు టీడీపీలో ఉండొచ్చా..?

- మంత్రి జోగి రమేశ్ తనయుడు రాజీవ్ ప్రశ్నలు
- పోరంకి ప్రచారంలో కులం పేరిట చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం

పెనమలూరు, ఏప్రిల్ 12 : 'నీది ఏ కులం.. నీ కులపోళ్లు టీడీపీలో ఉండొచ్చా..?' మంత్రి, వైసీపీ పెనమలూరు అభ్యర్థి జోగి రమేశ్ తనయుడు రాజీవ్ గురువారం రాత్రి ఇంటింటి ప్రచారంలో అడిగిన ప్రశ్నలివి. పోరంకి బొంగరాల వారి వీధిలో గురువారం పొద్దుపోయాక రాజీవ్ ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ఆ వీధిలో నివాసముంటున్న బొంగరాల అబ్రహం అనే టీడీపీ కార్యకర్త ఇంటికి వెళ్లారు. నమస్కరించి వైసీపీకి ఓటు వేయాలని కోరారు. దీంతో అబ్రహం తాను పక్కా టీడీపీ కార్యకర్తనని, తాను టీడీపీకే ఓటు వేస్తానన్నారు. అవాక్కైన రాజీవ్.. 'నీది ఏ కులం..' అంటూ ప్రశ్నించారు. తనది ఎస్సీ మాదిగ సామాజికవర్గం అని అబ్రహం తెలిపారు. స్పందించిన రాజీవ్.. 'అసలు నీ కులపోళ్లు టీడీపీలో ఉండొచ్చా..' అంటూ ఎదురు ప్రశ్నించారు. కోపోద్రిక్తుడైన అబ్రహం కులం పేరుతో ఓట్లడగడం మంచి పద్ధతి కాదని రాజీవ్‌ను హెచ్చరించారు. ఇరుగు పొరుగు వారు కూడా వ్యతిరేకించడంతో రాజీవ్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన

తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించినదని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తను బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీత/హామీదార్లను కోరుతూ రుణగ్రహీత/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీత/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు షెడ్యూల్‌లో ఆస్తిలో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" "అక్కడ ఏమున్నదో అదే" మరియు "ఎటువంటి అవలంబన లేదు" ప్రాతిపదికన తేది: 23-ఏప్రిల్- 2024న మ.12.30గం. నుండి మ.3.30 గం.వరకు (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ ఖాతా నం	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీసు తేది	స్థూల బరువు	నికర బరువు
1	నడింతిరువూరు (AP)	xxxxxxxxxxxx0321	చిట్యాల రామకనకచారి	101422	28-డిసెంబర్-23	25.9	25.39
2	కైకలూరు KIK AP	xxxxxxxxxxxx1731	ఎ.వీర ప్రసాద్	567896	01-ఫిబ్రవరి-24	164.6	148
3	మహనాడు AP	xxxxxxxxxxxx7520	రామకృష్ణ బానవతు	58350	28-ఫిబ్రవరి-24	16.1	15.3
4	మహనాడు (AP)	xxxxxxxxxxxx7205	నూతల లక్ష్మీ ప్రసన్న	38300	25-ఫిబ్రవరి-24	9.8	9.3
5	నడింతిరువూరు (AP)	xxxxxxxxxxxx0321	చిట్యాల రామకనకచారి	101422	28-డిసెంబరు-23	25.9	25.39

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చు చేయు/ఖాతాను తొలగించు హక్కు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కలిగియున్నది. వేలం ఆన్‌లైన్‌లో https://gold.samil.in (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్) మ.12.30 గం. నుండి మ.3.30 గం. (సమయం) వరకు నిర్వహించబడుతుంది. సవివరమైన నియమనిబంధనల కొరకు ఇవి ఇవ్వబడిన వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్)కు లాగిన్ చేయగలరు.

ప్రదేశం : కృష్ణ జిల్లా

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ఎన్నికల్లో వార్ వన్‌సైడే

- కూటమి అభ్యర్థులు బాలశౌరి, బుద్ధప్రసాద్ ధీమా

- 6లో

విజిలెన్స్ తనిఖీలు చేయండి

- అధికారులతో కలెక్టర్ డీకే బాలాజీ



బాలశౌరి, బుద్ధప్రసాద్‌లను సత్కరిస్తున్న తెలుగు మహిళలు

వచ్చే ఎన్నికల్లో వార్ వన్‌సైడే

» కూటమి అభ్యర్థులు బాలశౌరి, బుద్ధప్రసాద్ ధీమా

మోపిదేవి/అవనిగడ్డ/కోడూరు, ఏప్రిల్ 12 : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వార్ వన్‌సైడ్‌గానే ఉంటుందని మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌లు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం కూటమి ఆధ్వర్యంలో జనసంకల్ప ప్రచార యాత్రను మోపిదేవిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రావివారిపాలెంలో మోపిదేవి జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు ఇంటివద్ద టీడీపీ, జనసేన పార్టీల ఆత్మీయ కలయిక సమావేశంలో బాలశౌరి, బుద్ధప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ, అవనిగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధించటం ఖాయమన్నారు. బాలశౌరి, మండలి బుద్ధప్రసాద్‌లను జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత ఆధ్వర్యంలో తెలుగు మహిళలు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మోపిదేవి, చల్లపల్లి ఎంపీపీలు రావి దుర్గావాణి, కోట విజయరాధిక, జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, నడకుదుటి జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని బాలశౌరి, మండలి బుద్ధప్రసాద్ హామీ ఇచ్చారు. శుక్రవారం కోడూరు మండలం రామకృష్ణాపురం గ్రామ పరిధిలోని ఇరాలి, రామకృష్ణాపురం, ఊటగుండం, బసవవానిపాలెం గ్రామాల్లో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో కలసి తమ ప్రచారాన్ని ప్రారంభించారు. తీర గ్రామాల్లో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. వారికి మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు.

జనసేనలో భారీగా చేరికలు

విద్యావంతులైన యువత భవిష్యత్తుపై కోటి ఆశలతో జనసేన వైపు చూస్తున్నారని మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అన్నారు. శుక్రవారం అవనిగడ్డలో కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బాలశౌరి, మండలి బుద్ధప్రసాద్‌ల సమక్షంలో వైసీపీ నుంచి భారీగా యువతీ, యువకులు జనసేనలో చేరారు. నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామానికి చెందిన ఎస్సీ, బీసీ వర్గాల నుంచి కొక్కిలిగడ్డ నాగేంద్ర వర్మ ఆధ్వర్యంలో అనంత ప్రసాద్ ఆధ్వర్యంలో యువత జనసేనలో చేరారు. 100 కుటుంబాలు వైసీపీని వీడి జనసేనలోకి చేరారు.

వైసీపీ నుంచి జనసేన పార్టీలోకి భారీగా వైసీపీ శ్రేణులు చేరారు. మాచవరం గ్రామంలో వైసీపీ నాయకులు నరహరిశెట్టి మాణిక్యాలరావు, నరహరి నాగేశ్వరరావు, ముళ్లపూడి నాంచారయ్య, తదితరులు జనసేన తీర్థం పుచ్చుకున్నారు.

పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించి తీరుతాం

» వల్లభనేని బాలశౌరి



బాలశౌరికి కరపత్రాలు ఇస్తున్న భోగరాజు పట్టాభి భవన నిర్మాణ కమిటీ

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 12 : వైసీపీ నేతలు ఎన్ని అవరోధాలు కల్పించినా ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే స్వాతంత్ర్య సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మించి తీరుతామని ఎంపీ, మచిలీపట్నం ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలశౌరి స్పష్టం చేశారు. శుక్రవారం మచిలీపట్నంలో బాలశౌరిని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు వేమూరి రామకృష్ణ, రాష్ట్ర అధికార ప్రతినిధి, కృష్ణాజిల్లా కన్వీనర్ పీవీ ఫణికుమార్, ఆర్‌బీఎస్ నాయకులు వివిఎస్ఎస్ఆర్‌శర్మ, నిమ్మగడ్డ శ్రీధర్, గణేశ్‌లు శుక్రవారం ఎంపీని కలిసి పేద బ్రాహ్మణుల సమస్యలను వివరించారు. చంద్రబాబు హయాంలో కళ్యాణమస్తు పథకం కింద రూ.75 వేలు సాయం చేసేవారన్నారు. నిరుద్యోగులకు కార్లను అందించారన్నారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బ్రాహ్మణ కార్పొరేషన్‌కు పూర్వవైభవం తీసుకువస్తామని బాలశౌరి వాగ్దానం చేశారు.

వైసీపీ నుంచి ఏపీని రక్షించడానికే మహా కూటమి ఏర్పాటు

» వసంత కృష్ణప్రసాద్



రెడ్డిగూడెం, ఏప్రిల్ 12 : అప్రజాస్వామిక విధానాలు అవలంబిస్తున్న వైసీపీ నుంచి ఏపీని రక్షించడానికే బీజేపీ, జనసేన, తెలుగుదేశం కలిసి కూటమిగా ఏర్పడి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని మైలవరం కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని అన్నేరావుపేట, మద్దులపర్వ, కూనపరాజుపర్వ గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఆయన ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా వసంతకు గ్రామాల ప్రజలు అపూర్వస్వాగతం పలికారు. కూనపరాజుపర్వ గ్రామంలో 20 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరగా.. వారికి కృష్ణప్రసాద్ టీడీపీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ, వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు పెంచేసి, మద్యం, ఇసుక దందాతో అమరావతిని నాశనం చేశారన్నారు. యువత భవిష్యత్తు నిర్వీర్యమైందన్నారు. మహాకూటమి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఐదేళ్ల నరక పాలన, సంక్షోభానికి చెక్‌పెట్టే సమయం వచ్చిందన్నారు. మూడు జెండాలు వేరైనా లక్ష్యం ఒక్కటేనని, రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మైలవరం నియోజకవర్గంలో మహాకూటమి ఘనవిజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు విజయబాబు, కోటగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



శేరికల్వపూడిలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన యువత

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

గుడ్లవల్లేరు : శేరికల్వపూడి గ్రామానికి చెందిన వార్డు వలంటీర్ మద్దాల రాజారావు, వైసీపీ యువతతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని గుడివాడ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కొడాలి రామరాజు, చలసాని శ్రీధర్ సమక్షంలో వారు పార్టీలో చేరారు. కొసరాజు వెంకట రామకృష్ణారైస్ మిల్ ఆవరణలో కూటమి ఎన్నికల కార్యాలయాన్ని శుక్రవారం వెనిగండ్ల రాము ప్రారంభించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికీ తిరిగి 'బాబుష్యూరిటీ, భవిషత్ గ్యారెంటీ' కార్యక్రమంలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.

ఈవీఎంలు వచ్చేశాయ్..

» కలెక్టర్, రాజకీయ పార్టీల సమక్షంలో ర్యాండమైజేషన్

» బాక్సులన్నీ ఆర్టీసీ డీజీటీలలో స్ట్రాంగ్ రూమ్‌లకు తరలింపు

» పక్కాగా నిర్వహించాం

- దిల్లీరావు, జిల్లా ఎన్నికల అధికారి



ర్యాండమైజేషన్‌కు ఈవీఎం బాక్సులను తీసుకువస్తున్న సిబ్బంది

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఎన్నికల సమరానికి ఈవీఎంలు సిద్ధమయ్యాయి. కట్టుదిట్టమైన భద్రత నడుమ జిల్లా ఎన్నికల అధికారి దిల్లీరావు శుక్రవారం రాజకీయ పార్టీల సమక్షంలో ఈవీఎంల ర్యాండమైజేషన్ నిర్వహించారు. గొల్లపూడిలోని గోడౌన్ నుంచి ర్యాండమైజేషన్ ప్రకారం ఈవీఎంలను రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో బయటకుతీసి ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు చేర్చారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగింది. విజయవాడ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 5607 బ్యాలెట్ యూనిట్లు, 4660 కంట్రోల్ యూనిట్లను తరలించారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో వీటిని భద్రపరిచారు. ఉదయం కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, రాజకీయ పార్టీల సమక్షంలో ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ తరఫున ఏదుపాటి రామయ్య, వైసీపీ తరఫున ఎల్.శివరామ ప్రసాద్, అబ్దుల్ సత్తార్, బీజేపీ తరఫున పీవీ శ్రీహరి, సీపీఎం తరఫున డీవీ కృష్ణలతో పాటు ఆమ్‌ఆద్మీపార్టీ, కాంగ్రెస్ పార్టీల నుంచి కూడా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈవీఎంల ర్యాండమైజేషన్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల తరలింపు కార్యక్రమం పూర్తయ్యే వరకు కలెక్టర్ దిల్లీరావు, విజయవాడ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి సంపత్‌కుమార్, అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు స్వప్నిల్ దినకర్, భవానీ శంకర్, కిరణ్మయి, కె.మాధవి. ఎ.రవీంద్రరావు, జి.వెంకటేశ్వర్లు, ఈవీఎం నోడల్ ఆఫీసర్ జి.మహేశ్వరరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్‌లు పర్యవేక్షించారు.



ఈవీఎంల కోడ్ స్కానింగ్ పరిశీలిస్తున్న దిల్లీరావు

ఈవీఎంల తరలింపు ఇలా

విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి 2787బ్యాలెట్ యూనిట్లు, 2222 కంట్రోల్ యూనిట్లను తరలించారు. తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 281 బ్యాలెట్ యూనిట్లు (బీయూ), కంట్రోల్ యూనిట్లను తరలించారు. విజయవాడ వెస్ట్‌కు 304 బీయూ, సీయూలు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి 320, విజయవాడ తూర్పు నియోజకవర్గానికి 358, మైలవరం నియోజకవర్గానికి 355, నందిగామ నియోజకవర్గానికి 266, జగ్గయ్యపేట నియోజకవర్గానికి 266 బీయూ, సీయూలను పంపించారు. రిజర్వులో మరికొన్నింటిని పంపించారు.

పకడ్బందీగా ర్యాండమైజేషన్ : కలెక్టర్

ఎన్నికలలో కీలకమైన ఈవీఎం ర్యాండమైజేషన్ తొలిదశ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాం. పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఎన్నికలు నిర్వహించేందుకు ర్యాండమైజేషన్‌ను పక్కాగా నిర్వహించాం. ఎన్టీఆర్‌జిల్లా వ్యాప్తంగా మొత్తం 1792 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగామొత్తంగా 5607 బ్యాలెట్ యూనిట్లు, 4660 కంట్రోల్ యూనిట్లు, 5363 వీవీప్యాట్లను అవసరానికి మించి పంపించాం.

విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాలి

» జిల్లా అధికారులతో కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ సమీక్ష



ఎన్నికల వ్యయపర్యవేక్షణ కమిటీ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

మచిలీపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చాంబరులో శుక్రవారం ఎస్ఈబీ, జిల్లా ఎన్నికల వ్యయపర్యవేక్షణ కమిటీ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో నగదు, మద్యం పంపిణీని అరికట్టేందుకు, అభ్యర్థుల ఎన్నికలవ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన విజిలెన్స్ బృందాలు నిత్యం నిఘా ఉంచాలన్నారు. మద్యం దుకాణాలను రోజువారీ తనిఖీచేసి వివరాలను సేకరించాలన్నారు. ఎన్నికలకు 48గంటలముందే మద్యం దుకాణాలను మూసివేయాలన్నారు. జిల్లా ఎన్నికల వ్యయ నియంత్రణాధికారులు రోజువారీ నివేదికలను సమర్పించాలన్నారు. నగదు సీజ్ చేస్తే అందుకు సంబంధించిన కేసులను త్వరితగతిన నమోదుచేసి తగు సాక్ష్యాలు చూపితే నగదును ఇచ్చేయాలన్నారు. సమావేశంలో ఎక్సైజ్ విభాగం సూపరింటెండెంట్ ఆవులయ్య, ఎస్ఈబీ అధికారులు, జెడ్పీ సీఈవో ఆనందకుమార్, ట్రెజరీ డీడీ ఎస్.రవికుమార్, ఎన్నికల వ్యయవిభాగం నోడల్ అధికారి కె.భాస్కరరావు పాల్గొన్నారు.

లెక్కింపు కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు

కృష్ణాయూనివర్సిటీలోని ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఓట్ల లెక్కింపుకేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలలో తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. కౌంటింగ్ పూర్తయిన తరువాత ఈవీఎంలను కలెక్టరేట్‌లోని ఈవీఎం గూడౌన్‌లో భద్రపరిచేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఇప్పటినుంచే ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో జేసీ గీతాంజలి శర్మ, డీఆర్వో కె.చంద్రశేఖరరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ విజయకుమారి, డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, అర్‌అండ్‌బీ ఈఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు నియోజకవర్గానికి తొలివిడత ఈవీఎం కేటాయింపు ప్రక్రియ కలెక్టర్ పర్యవేక్షణలో శుక్రవారం కలెక్టరేట్‌లోని ఈవీఎం గూడౌన్‌వద్ద పూర్తిచేశారు. రాజకీయపార్టీల నాయకుల సమక్షంలో ఈవీఎంల కేటాయింపు ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాస్త్రీయపద్ధతిలో, ఆన్‌లైన్‌ద్వారా తొలివిడతగా ఈవీఎంలను ఆయా నియోజకవర్గాలకు కేటాయించినట్టు తెలిపారు. నియోజకవర్గాలకు కేటాయించిన ఈవీఎంలను వాటి నెంబర్లను బట్టి భద్రపరిచి నియోజకవర్గాలకు తీసుకువెళతామన్నారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈవీఎంలను నియోజకవర్గాలలోని స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలిస్తామని, అక్కడ వాటికి మరింత భద్రత కల్పించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు.

అధైర్యం వద్దు.. వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే

» 'నిజం గెలవాలి'లో నారా భువనేశ్వరి



కొండపర్వలో బాణావతు ధనమ్మ కుటుంబసభ్యులకు భరోసా పత్రం అందజేస్తున్న నారా భువనేశ్వరి

విస్సన్నపేట, ఏప్రిల్ 12 : వైసీపీ రౌడీ మూకలకు ఎవ్వరూ భయపడవద్దని.. రానున్నది ఎన్డీఏ ప్రభుత్వమేనని చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రజలకు ధైర్యం చెప్పారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామానికి చెందిన మూటం శ్రీనివాసరావు, బాణావతు ధనమ్మలు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై మనస్తాపంతో మృతి చెందగా వారి కుటుంబసభ్యులను ఆమె పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైసీపీ ఎన్ని కుట్రలు పన్నినా అధికారం కూటమిదేనన్నారు. కష్టకాలంలో చంద్రబాబుకు అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాలు అన్నివర్గాలకు మేలు చేస్తాయన్నారు. 'నిజం గెలవాలి' కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అనురాధ, మట్టా వేణుగోపాల్, ఎన్నారై వల్లభనేని గిరి, డాబా శ్రీనివాసరావు, కపులూరి రాజ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో గోసలైట్స్ అత్యుత్తమ ఫలితాలు



హరిచందన



కిరణ్మయి

అజిత్‌సింగ్‌నగర్, ఏప్రిల్ 12 : ఇంటర్ ఫలితాల్లో నగరానికి చెందిన గోసలైట్స్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని కళాశాల చైర్మన్ నరేంద్రబాబు తెలిపారు. సీనియర్ బైసీపీ విద్యార్థిని ఆలూరు కిర్మ‌యి 990/1000 మార్కులతో రాష్ట్రంలో రెండో ర్యాంకు, జిల్లా మొదటి ర్యాంకు, జూనియర్ ఇంటర్‌లో ఇంజమూరి హరిచందన 435/440 మార్కులతో రాష్ట్రంలో రెండో ర్యాంకు, జిల్లా రెండో ర్యాంకు సాధించిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులను చైర్మన్ ప్రశంసించారు. బ్రాంచ్ స్థాపించిన మూడేళ్లల్లో తమ కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

సరైన పత్రాలు చూపని రూ.8.98 లక్షలు స్వాధీనం

కంకిపాడు, ఏప్రిల్ 12 : సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ. 8.98లక్షల నగదు స్వాధీన పరుచుకున్నట్టు ఎస్సై డి.సందీప్ తెలిపారు. స్థానిక విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన లుక్కా రాజేష్ సరైన పత్రాలు లేకుండా రూ.8.98 లక్షలు తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని ఎన్నికల అధికారికి అందజేసినట్టు తెలియజేశారు.

మచిలీపట్నంలో రైల్వే అధికారుల తనిఖీలు



స్టేషన్ కార్యాలయంలో తనిఖీలు చేస్తున్న రైల్వే అధికారులు

రైల్వేస్టేషన్, ఏప్రిల్ 12 : మచిలీపట్నం స్టేషన్‌లో దక్షిణ మధ్య రైల్వే ఆపరేషన్స్ చీఫ్ ప్రిన్సిపల్ మేనేజర్ బి.నాగయ్య, విజయవాడ సీనియర్ డీఓఎండి నరేంద్ర వర్మ, ఏడీఎంఈ జి.ఉదయభాస్కర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఆపరేటింగ్ సిబ్బంది శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. బందరు పోర్టు అభివృద్ధి అధికారి వై.విద్యాశంకర్‌తో కలిసి పోర్టు నిర్మాణ ప్రగతిపై చర్చించారు. ప్రపంచస్థాయి టెర్మినల్‌గా తీర్చిదిద్దేందుకు రైల్వేశాఖ తనవంతు సహకారాన్ని అందిస్తుందని నాగయ్య తెలిపారు. వివిధ అంశాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. మచిలీపట్నం స్టేషన్‌లో అమృత్‌పథకం కింద చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించారు. రన్నింగ్ రూమ్, కోచింగ్ డిపోలను తనిఖీ చేశారు.

టాప్‌లేపారు..

(5వ పేజీ తరువాయి)

సంబంధించి 197 బాలురు హాజరవ్వగా, 81 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 337 మంది హాజరవ్వగా, 192 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 534 మందికి 273 మంది పాస్ అయ్యారు. రెండో సంవత్సరానికి సంబంధించి 159 మంది బాలురు హాజరవ్వగా, 117 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 331 మందికి 240 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 490 మందికి 357 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్‌లో మొదటి సంవత్సరం పరీక్షలకు 61 మంది హాజరవ్వగా, 44 మంది ఉత్తీర్ణులయ్యారు. 185 మంది బాలికలకు 148 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 246 మందికి 192 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరం పరీక్షలకు 61 మంది బాలురు హాజరవ్వగా, 47 మంది ఉత్తీర్ణులయ్యారు. 172 మంది బాలికలకు 155 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 233 మందికి 202 మంది ఉత్తీర్ణత సాధించారు. జూ ప్రభుత్వ కళాశాలలకు సంబంధించి ఎన్టీఆర్ జిల్లాలో మొదటి సంవత్సరం పరీక్షలకు 389 మంది బాలురు హాజరవ్వగా, 125 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 393 మంది పరీక్షలు రాయగా, 177 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 782 మందికి 302 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరం పరీక్షలకు 213 మంది బాలురు హాజరు కాగా, 111 మంది ఉత్తీర్ణతను సాధించారు. 373 మంది బాలికలు హాజరవ్వగా, 240 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 586 మందికి 351 మంది ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్‌లో మొదటి సంవత్సరంలో 124 మంది బాలురు హాజరవ్వగా, 66 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 104 మందికి 90 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 228 మందికి గాను 156 మంది పాస్ అయ్యారు. రెండో సంవత్సరం పరీక్షలకు బాలురు 92 మంది హాజరవ్వగా, 61 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 82 మంది హాజరవ్వగా, 76 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 174 మందికి 137 మంది పాస్ అయ్యారు.



రెండు రోజుల క్రితం డంపింగ్ సేకరణ పాయింట్ (ఫైల్)



గురువారంనాడు గోడ కట్టిన తర్వాత..

గోడ కట్టిందెవరు!

» తాము కట్టలేదంటున్న మున్సిపల్ అధికారులు

» పట్టపగలు కట్టినా పట్టని అధికారులు

» నాని అనుచరగణం నిర్వాకమంటూ ప్రచారం

» అన్నీ తెలిసే నటిస్తున్నారని విపక్షాల ఆరోపణ

గుడివాడ, ఏప్రిల్ 12 : రెండురోజుల క్రితం వరకు చెత్త సేకరణ పాయింట్ తెరిచే ఉంది. ఒక్కరోజులో పట్టపగలు గోడకట్టేశారు! కట్టించిందెవరో తమకు తెలియదని మున్సిపల్ అధికారులు బుకాయిస్తున్నారు. ఇంతకి గోడ కట్టిందెవరు! మున్సిపల్ అధికారులా.. అధికార పార్టీ నేతలా..? అనే సందేహం పట్టణ ప్రజల్లో నెలకొంది. ఆర్యవైశ్య సామాజికవర్గంపై కక్షసాధింపు చర్యల్లో భాగంగా.. ఎమ్మెల్యే కొడాలి నాని ఆదేశాలతో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపానికి ఆనుకుని మున్సిపల్ పార్కులో చెత్తసేకరణ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. రెండు రోజులు క్రితం వరకు ఇక్కడ కార్యకలాపాలు జరిగాయి. ఏం జరిగిందో ఏమో.. గురువారం పట్టపగలు సదరు పాయింట్‌ను మూసివేస్తూ గోడను కట్టారు. పట్టపగలు గోడ కడుతున్నా మున్సిపల్ అధికారులకు సమాచారం లేదని చెప్పడం గమనార్హం.

గోడను కట్టింది అధికార పార్టీనే

- స్థానికుల ఆరోపణ

35వ వార్డులో ప్రచారంలో భాగంగా ఆర్యవైశ్య నాయకులు నిలదీయడంతో స్థానిక ఎమ్మెల్యే నాని చెత్త సేకరణ పాయింట్‌ను గోడ కట్టి మూయించారని స్థానికులు పేర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులకు ఈ విషయం తెలుసని కార్యాలయ వర్గాలు గుసగుసలాడుతున్నాయి. శెలవురోజున చేపడితే తమకేమి ఇబ్బంది ఉండదని ఒక అధికారి యిచ్చిన సలహా మేరకే నిర్మాణం చేపట్టారని సమాచారం.

మాకేం తెలియదు

- అసిస్టెంట్ సిటీ ప్లానర్

చెత్త సేకరణ పాయింట్‌ను మూసివేస్తూ అక్రమంగా గోడను నిర్మించిన విషయం వార్డు ప్లానింగ్ కార్యదర్శి సురేష్ తమ దృష్టికి తీసుకువచ్చారు. గోడను ఎవరు కట్టారో విచారణ చేస్తున్నామని మున్సిపల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ వై.రాంబాబు తెలిపారు.

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరగలేదు

- డీఈః కరుణాకర్‌బాబు

24వ వార్డులోని శ్రీతుమ్మల రాంబ్రహ్మం పార్కులో చెత్త సేకరణ పాయింట్‌ను మున్సిపాలిటీ ఏర్పాటు చేసింది. కానీ సదరు పాయింట్‌ను మూసివేస్తూ గోడను కట్టిన విషయం శుక్రవారం మా దృష్టికి వచ్చింది. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఎటువంటి గోడను నిర్మించలేదు.. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చర్యలు చేపడతాం.

పాస్టర్లకు వైసీపీ తాయిలాలు!



మచిలీపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం నియోజకవర్గంలోని పాస్టర్లతో వైసీపీ అభ్యర్థి పేర్నికిట్టు శుక్రవారం రాజకీయ ఆత్మీయసమావేశం నిర్వహించారు. వందలపాలెంలోని జి-కన్వెన్షన్‌హాలులో ఏర్పాటుచేసిన సమావేశంలో పాస్టర్లంతా రానున్న ఎన్నికల్లో తమ అభ్యర్థికి ఓట్లు వేయించాలని వైసీపీ నాయకులు కోరారు. సమావేశానికి వచ్చిన పాస్టర్లకు ఖరీదైన వస్త్రాలు, నగదును ఇవ్వడం గమనార్హం. ఎంపిక చేసిన పాస్టర్లకు ముందుగానే కూపన్లు అందజేసి వారిని సమావేశానికి ఆహ్వానించారు. ఈ అంశంపై అధికారులకు టీడీపీ, జనసేన నాయకులు ఫిర్యాదు చేసినా అధికారులు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది.

వాట్సాప్ గ్రూపుల్లో ఎంఎల్‌వో అభ్యంతరకర పోస్టులు



పెనమలూరు, ఏప్రిల్ 12 : మండలస్థాయి ఔట్‌సోర్సింగ్ అధికారి వాట్సాప్ గ్రూపుల్లో అభ్యంతరకర పోస్టులు పెట్టడంపై గ్రామస్థులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వపథకాలు అందరికీ సక్రమంగా అందుతున్నాయా.. లేదా చూడవలసిన ఎంఎల్‌వో 'మన పెదపులిపాక సచివాలయం' పేరుతో వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటుచేసి వలంటీర్లను సభ్యులుగా చేర్చి అభ్యంతరకర పోస్టులను పెట్టడం వివాదాస్పదమైంది. ఎంఎల్‌వో ఆశిష్ చంద్రబాబు లక్ష్యంగా వలంటీర్ల మీదకు చంద్రబాబు రాళ్లు విసురుతున్నట్టు ఉన్న పోస్టును గ్రూపులో పెట్టాడు. దీనిపై గ్రామస్థులు సీ-విజిల్ యాప్‌లో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.

మా వాదనలు విన్న తర్వాత నిర్ణయం తీసుకోండి

» ప్రత్తిపాటి శరత్ కేసులో మరో పిటిషన్

» కేసు బదిలీకి బ్రేక్

విజయవాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : జీఎస్టీ పన్ను ఎగవేత, నకిలీ బిల్లులతో ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ పొందారని అభియోగాలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ కేసు బదిలీకి తాత్కాలిక బ్రేక్ పడింది. మొదటి ఏసీఎంఎం కోర్టులో ఉన్న ఈ కేసును సీఐడీ కోర్టుకు బదిలీ చేస్తూ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు కొద్దిరోజుల క్రితం ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై శరత్ తరఫున న్యాయవాది కిలారు బెనర్జీ మరో పిటిషన్‌ను సీఎంఎం కోర్టులో దాఖలు చేశారు. ఈ కేసులో మిగిలిన నిందితుల తరఫున వాదనలు వినాలి, అప్పటి వరకు కేసు బదిలీని నిలుపుదల చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనితో కేసు బదిలీకి బ్రేక్ పడింది. తదుపరి విచారణను ఈనెల 16వ తేదీకి వాయిదా వేశారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	140, 149, 160
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.96

మల్లవల్లి పారిశ్రామికవాడ అభివృద్ధికి ప్రాధాన్యం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 12 : పారిశ్రామిక ప్రగతితోనే యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు వస్తాయని మల్లవల్లి పారిశ్రామికవాడ అభివృద్ధికి టీడీపీ కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ప్రథమ ప్రాధాన్యతనిస్తారని యార్లగడ్డ సతీష్ అన్నారు. మల్లవల్లి పరిధిలోని కొత్తమల్లవల్లి టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఇటింటికీ ప్రజాగళం కార్యక్రమంలో యార్లగడ్డ సతీష్, లక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యనమదల వెంకయ్యారావు, షేక్ జాన్‌భాషా, అక్కినేని కృష్ణాజీ, ఆళ్ల గోపాలకృష్ణ, చిరుమామిళ్ల సూర్యం, గుండపనేని ఉమావరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, కలపాల సూర్యనారాయణ, కొల్లి బుజ్జి, అక్కినేని ధర్మరాజు, గజ్జల సాంబశివరావు, షేక్ దరియా, కాలే మస్తాన్, ఆలూరి సురేష్, లక్ష్మీనారాయణ, పుల్లయ్య, రత్నకిషోర్ పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీలకు రక్షణ

గన్నవరం కూటమి అభ్యర్థి యార్లగడ్డ



యార్లగడ్డకు గజమాలతో స్వాగతం పలుకుతున్న పార్టీ నాయకులు

గుణదల, ఏప్రిల్ 12 : తెలుగుదేశంతోనే బీసీలకు రక్షణ అని, అధికారంలోకి రాగానే రక్షణ చట్టం అమలులోకి తీసుకురానున్నట్లు గన్నవరం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు స్థానికులు గజమాలతో స్వాగతం పలికారు. రైవస్ కాల్వకట్ట వెంబడి ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కాల్వకట్టపై ప్రచారానికి వచ్చిన యార్లగడ్డకు స్థానిక మహిళలు అడుగడుగునా హారతులు ఇచ్చి మా మద్దతు మీకే నంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధికారంలోకి వచ్చాక రద్దు చేసిన బీసీ కార్పొరేషన్‌ను తిరిగి ప్రారంభించి సంక్షేమ పథకాలు బీసీలకు తిరిగి అమలు చేయనున్నట్లు తెలిపారు. బందరు పార్లమెంట్ నియోజకవర్గానికి కూటమి అభ్యర్థిగా జనసేన నుంచి వల్లభనేని బాలశౌరి పోటీచేస్తున్నారని ఆయనకు గాజుగ్లాసు గుర్తుపై ఓట్లు వేయాలని, అదే సమయంలో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను గెలిపించాలని యార్లగడ్డ వెంకట్రావు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామాధ్యక్షుడు పొలిశెట్టి రమణ, మాజీ సర్పంచ్ బొప్పన హరికృష్ణ, సర్పంచ్ సర్నాల గంగారత్నం, బాలాజీ, ఉపసర్పంచ్ గూడవల్లి నరసయ్య, గుజ్జర్లపూడి అజిత, పరుచూరి నరేష్, గుజ్జర్లపూడి బాబూరావు, బీజేపీ నాయకులు డాక్టర్ ఫణి, జనసేన నాయకులు పొదిలి దుర్గారావు, మహేష్, సిరి, సుభాషిణి, ఉల్లాస శివ, దాసరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం కావాలి

ఉంగుటూరు : వైసీపీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి లేమితో కునారిల్లుతున్న గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయగల సత్తా చంద్రబాబునాయుడికే వుందని, పల్లెల బాగుకోసం చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని గన్నవరం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మండలంలోని పొట్టిపాడు శివారు ఆనందపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కాకి జయంత్‌బాబు, తమలం నాని ఆధ్వర్యంలో సుమారు 50మంది శుక్రవారం యార్లగడ్డ సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడుపార్టీల కూటమి గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముమ్మరం చేయాలన్నారు. పార్టీలోకి కొత్తగా చేరుతున్న వారిని సమన్వయం చేసుకుంటూ టీడీపీ, జనసేన ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. కాగా టీడీపీలోకి చేరిన వారిలో పృథ్వీరాజ్, కిరణ్, రాజు, వంశీరాజు, తేజ, మున్న బాబు, మనోజ్. మహర్షి, సతీష్, షడ్రక్, రత్నరాజు, దినేష్, రవి, సదమ్, రామారావు, ఆశీర్వాదం, త్రివేది,శేఖర్, విజయ్, అజయ్, జోజిబాబు, చరణ్‌బాబు, మనోజ్‌కుమార్ దిలీప్ వున్నారు.

కూటమితోనే బీసీల అభ్యున్నతి

గన్నవరం : కూటమి అభ్యర్థుల విజయంతోనే బీసీల అభ్యున్నతి సాధ్యమని జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ చిమట రవివర్మ అన్నారు. మండలంలోని దావాజీ గూడెం కల్యాణ మండపంలో జయహో బీసీ కార్యక్రమం టీడీపీ గ్రామాధ్యక్షుడు గూడవల్లి భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా రవివర్మ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు మేలు జరగాలంటే టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులు యార్లగడ్డ వెంకట్రావు, వల్లభనేని బాలశౌరిని గెలుపించుకోవాలన్నారు. బీసీసెల్ మండల అధ్యక్షుడు మోదుగుమూడి సత్యనారాయణ, చీమలదండు రామకృష్ణ, చిక్కవరపు నాగమణి, కర్నాటి నాగార్జున, ప్రసాద్, పలగాని వేణు, జొన్నలగడ్డ సుధాకర్, సుబ్బారావు, నాగరాజు, గోపి, అంకాలు, టీడీపీ మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ

ఉంగుటూరు, ఏప్రిల్ 12 : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటును బాధ్యతగా, స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని ఎన్నికల సెక్టోరియల్ ఆఫీసర్, ఎంఈవో-2 జె.సాంబ శివరావు అన్నారు. ఓటు ప్రాధాన్యత, ఓటు సక్రమ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించే స్వీప్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆముదాలపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం నరసింహనాయుడు, బీఎల్వోలు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

200 మందికి వైద్యపరీక్షలు



వైద్యశిబిరంలో లయన్స్ క్లబ్ నిర్వాహకులు

పెనమలూరు, ఏప్రిల్ 12 : తాడిగడప సాయి నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెదపులిపాకలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో 200 మందికి బీపీ, షుగర్, ఈసీజీ లాంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుంటూరు శ్రీనివాసచౌదరి, క్లబ్ ప్రెసిడెంటు చక్రధర్ బాబు, సెక్రటరీ యలమంచిలి సురేష్, కేవీఎస్ చౌదరి, సాంబశివరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హనుమాన్‌జంక్షన్ / రూరల్, ఏప్రిల్ 12 : విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఆరుగొలను, ఓగిరాల, తిప్పనగుంట, కానుమోలు, కాకులపాడు గ్రామాల్లో ఉదయం 7 నుంచి 9గంటలు వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు హనుమాన్ జంక్షన్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

టీడీపీతోనే మైనారిటీలు



ఈడుపుగల్లులో బాబూ ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీలో దేవినేని రాజా

ఈడుపుగల్లు (కంకిపాడు), ఏప్రిల్ 12 : బీజేపీ టీడీపీ, జనసేన పార్టీలు కలిసి పోటీ చేస్తుండటంతో ముస్లిం, మైనార్టీలు టీడీపీకి దూరమయ్యారని వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ ఎంపీపీ దేవినేని రాజా మండిపడ్డారు. మండలంలోని ఈడుపుగల్లులో శుక్రవారం నిర్వహిం చిన బాబూ ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందిపాటి ఇందిర మాజీ సర్పంచ్ షేక్ మాబు సుబాని, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ షకార్, మస్తాన్, రఫి, సాంబయ్య, రాగూర్, బషీర్, సైద, ఇస్మాయిల్, పీర్, కాశీం, ఆలి భాయ్, మస్తాన్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

● ప్రొద్దుటూరులో శుక్రవారం నిర్వహించిన బాబూ ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కుమారుడు వెంకట్రామ్, పావన మూర్తి, వై. ఫణి, ఈ కోటేశ్వరరావు, సతీష్ పాల్గొన్నారు.

నేడే చూడండి
కంకిపాడు :
శ్రీవిజయలక్ష్మి టాకీస్
2K 3D A/C dts



11-30AM, 06-30PM



02-45PM, 09-45PM



విజయవాడ	స్వర్ణమల్టీప్లెక్స్	మచిలీపట్నం	శ్రీరామరాజు
విజయవాడ	జి3రాజీయువరాజ్	గుడివాడ	ABR సినిమాస్
విజయవాడ	ఊర్వశి INOX	గుడ్లవల్లేరు	రామకృష్ణ
విజయవాడ	మిరాజ్ సినిమాస్	ముదినేపల్లి	పూర్ణిమ
ఎం.జి.రోడ్డు	లైలా INOX	కైకలూరు	మాగంటి
లబ్బీపేట	పీవీపీ సినీపోలీస్	బంటుమిల్లి	శ్రీదుర్గామహల్
లబ్బీపేట	పీవీఆర్ సినిమాస్	లక్ష్మీపురం	అంజనసినీమ్యాక్స్
బెంజిసర్కిల్	క్యాపిటల్‌సినిమాస్	గన్నవరం	శాంతి
పటమట	LEPL INOX	తేలప్రోలు	రామ్‌గోపాల్
ఆటోనగర్	పవర్‌సినీపోలీస్	హనుమాన్‌జంక్షన్	శ్రీకృష్ణాటాకీస్
వన్‌టౌన్	సౌమ్య	నూజివీడు	సత్యనారాయణకాంప్లెక్స్
భవానీపురం	స్వాతి	ఆగిరిపల్లి	అనుడీలక్స్
పాయకాపురం	తారాస్క్రీన్స్	ఇబ్రహీంపట్నం	బాలాజీఐకానియా
కానూరు	శ్రీవిజయలక్ష్మి	కొండపల్లి	శివకృష్ణ
పోరంకి	శ్రీవెంకటకృష్ణ	కంచికచర్ల	శ్రీనివాస
కంకిపాడు	శ్రీవిజయలక్ష్మి	నందిగామ	లక్ష్మీప్రసన్న
ఉయ్యూరు	దీపక్‌మహల్	జగ్గయ్యపేట	జి3కమల
పామర్రు	గగన్‌మహల్	వత్సవాయి	వెంకటేశ్వర
కూచిపూడి	సత్యసాయి	మైలవరం	సంఘమిత్రకాంప్లెక్స్
చల్లపల్లి	సాగర్	తిరువూరు	శ్రీకృష్ణాటాకీస్
అవనిగడ్డ	వెంకటేశ్వర	విస్సన్నపేట	వెంకటేశ్వర
పెడన	శ్రీకృష్ణతులసి	గంపలగూడెం	రామమోహన్

Dheeraj Mogilineni Entertainment LLP release

ప్రజామద్దతు టీడీపీ కూటమికే



యనమలకుదురులో జరిగిన పాదయాత్రలో బోడె హేమ, తదితరులు

పెనమలూరు, ఏప్రిల్ 3 : వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజల మద్దతు చంద్రబాబు సారథ్యంలోని టీడీపీ కూటమికే ఉంటుందని కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్ సతీమణి హేమ పేర్కొన్నారు. నిత్యావసరాలు, ఇసుక, మద్యం, విద్యుత్ చార్జీలు అన్ని ధరలు విపరీతంగా అనేక రెట్లు పెంచి జగన్ ప్రభుత్వం సామాన్యుడి పొట్ట కొట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను వివరించి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బోడె ప్రసాద్‌ను, ఎంపీగా బాలశౌరిని ఎన్నుకోవాలని కోరారు. ఆమె వెంట బోడె వైష్ణవి, అనంతనేని ఆజాద్, శాంతి శివరాంప్రసాద్, మల్లంపాటి విజయలక్ష్మి, బట్టు సరస్వతి, పండుల రజిని, సంపర శేఖర్, వెంకటేష్, కందుల శివరాం, వెలగపూడి రాజశేఖర్, రవికుమార్, అస్లాం, ఇబ్రహీం, నంది, కరణం రాము, ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

ఇంటర్‌లో.. శ్రీశ్రీనివాస విద్యార్థుల ప్రతిభ

ఉయ్యూరు, ఏప్రిల్ 12 : ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఉయ్యూరు శ్రీ శ్రీనివాస గ్రావీటీ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయ దుందుబి మ్రోగించారు. మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో పరుచూరి లిపి, జి. రవికిరణ్ 470 మార్కులకు 465 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు. వీరి తోపాటు ఎండీ ఫిరోజ్, వి. భువన 461 మార్కులు, బైపీసీలో 440 మార్కులకు నిఖిత 433, షబనాఅజ్మీ, జయచంద్ర 431 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఏ గోపీచంద్ 983, దుర్గారావు 981 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను శ్రీనివాసా విద్యాసంస్థల డైరెక్టర్లు పరుచూరి శ్రీనివాసరావు, నీలిమ, ఇన్‌చార్జ్ జక్కా గోవర్ధనరావు, కె యాకయ్య, కె భాస్కరరెడ్డి ఘనంగా సత్కరించి అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న శ్రీశ్రీనివాస కళాశాల డైరెక్టర్స్ పరుచూరి శ్రీనివాసరావు, నీలిమ



తెన్నేరులో బోడె ప్రసాద్ ప్రచారం

ఓటమి అంచున వైసీపీ

పెనమలూరు కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్

తెన్నేరు/మంతెన (కంకిపాడు), ఏప్రిల్ 12 : ఓటమి భయంతో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు పోటీ చేసేందుకు వెనకడుగు వేస్తున్నారని పెనమలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి బోడె ప్రసాద్ అన్నారు. కంకిపాడు మండలంలోని తెన్నేరు, మంతెన గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెన్నేరులో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయలతో డ్రెయినేజీ, రోడ్లు అభివృద్ధి జరిగిందనీ, మంతెన గ్రామంలో కూడా అదే విధంగా కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశా మని గర్వంగా చెప్పగలమన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ముప్పా రాజా, సుదిమళ్ల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

పెనమలూరు, ఏప్రిల్ 12 : పెనమలూరు పోలీసుస్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సీఐ టీవీవీ రామారావు శుక్రవారం పరిశీలించారు. రాబోయే సాధారణ ఎన్నికలు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జరగడానికి ఎన్నికల సంఘం తీసుకొంటున్న చర్యల్లో భాగంగా మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించామని, ఆయా కేంద్రాల పరిధిలోని రౌడీషీటర్లను, సస్పెక్ట్ షీటర్లను గుర్తించి బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళికి అనుగుణంగా నడుచుకోవాలని, లేని పక్షంలో చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

టీడీపీ విజయంలో మహిళాశక్తే ప్రధానం



నారా భువనేశ్వరికి మామిడిపండ్లు అందజేస్తున్న సాయికల్యాణి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 12 : టీడీపీ ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికల్లోను మహిళలే రథసారథులుగా టీడీపీ విజయానికి కృషి చేశారని నారా భువనేశ్వరి అన్నారు. తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి దంపతులు విస్సన్నపేటలో శుక్రవారం నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొన్న భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రకృతిసాగుతో పండించిన నూజివీడు మామిడిపండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు నాయకుడు కోనేరు నాని, కాను మోలు తెలుగు మహిళ నాయకురాలు చిన్నం శ్రీదేవి, యనమదల రమేష్ పాల్గొన్నారు.

జోగి.. పవన్‌ను విమర్శిస్తే తిరగనివ్వం

కంకిపాడు, ఏప్రిల్ 12 : జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను విమర్శిస్తే సహించేది లేదని, జోగి జాగ్రత్తా అంటూ ఆ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం నాగేశ్వరరావు అన్నారు. స్థానిక విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, పెనమలూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి జోగి రమేశ్ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌పై ఇష్టానుసారం మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పిఠాపురంలో పవన్ ఓడిపోతాడని, జనసేన పార్టీ చాప చుట్టేస్తుందని జోగి ప్రేలాపనలు పేలడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు కొండేటి శ్రీనివాసరావు, గుడివాడ శంకర్, పచ్చి పాల రాజా, పులి సాంబయ్య, తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం కోసం వలంటీర్ల రాజీనామా!

బాపులపాడు మండలంలో 50కి చేరిన రాజీనామాలు



రాజీనామా చేసిన వలంటీర్లతో వైసీపీ నాయకులు

హనుమాన్‌జంక్షన్ / రూరల్, ఏప్రిల్ 12 : ఎన్నికల్లో వలంటీర్ల చేత ప్రచారం చేయించుకోవాలనే వ్యూహం ప్రకారం అధికార పార్టీ నాయకులు బాపులపాడు మండలంలో వలంటీర్లను ప్రలోభపెట్టి మూకుమ్మడి రాజీనామాలను చేయిస్తున్న పరిస్థితి కనిపి స్తోంది. శుక్రవారం నాలుగు గ్రామాల్లో 29 మంది మూకుమ్మడిగా తమ రాజీనామా లేఖలను ఎంపీడీవో కె.రత్నకుమారికి సమర్పించడం చర్చనీయాంశంగా మారింది. దీంతో మండలంలో రాజీనామా చేసిన వారి సంఖ్య 50కి చేరింది. ఆరుగొలనులో 12 మంది, వేలేరులో 13, తిప్పనగుంటలో 3, కాకులపాడులో ఒకరు చొప్పున వలంటీర్లు రాజీనామా లేఖలను అందజేశారు. రాజీనామా క్రమంలో వేలేరుకు చెందిన వైసీపీ నాయకుడు అవిర్నేని శేషగిరిరావు, ఆరుగొలనుకు చెందిన మూల్పూరు ప్రభుకాంత్‌తో కలిసి వలంటీర్లు రాజీనామాలు సమర్పించేందుకు కార్యాలయానికి రావడమే ప్రత్యక్ష నిదర్శనం. ఈ రాజీనామాల పర్వాన్ని మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, ఎంపీపీ యరగొర్ల నగేష్, జెడ్పీటీసీ కొమరవల్లి గంగాభవాని పర్యవేక్షణలో స్థానిక నాయకుల ఒత్తిడి మేరకే జరుగుతున్నాయని కొందరు వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తదుపరి కొయ్యూరు, తిప్పనగుంట గ్రామాల్లోని వాలంటీర్లతో రాజీనామా చేయించేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిసింది. వలంటీర్లను ఎన్నికల ప్రచారంలో వినియోగించుకోవడానికి అధికార పార్టీ నాయకులు తమ తమ గ్రామాల్లో ఈ విధంగా పావులు కదుపుతున్నారు. అన్ని గ్రామాల్లో వలంటీర్లను రాజీనామాలు చేయించి, ఎన్నికల్లో వాడుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

ఉంగుటూరు మండలంలో..

ఉంగుటూరు : మండలంలో వలంటీర్ల రాజీనామాల పర్వం మొదలైంది. ఇటీవల కొయ్యగూరపాడుకు చెందిన ముగ్గురు వలంటీర్లు రాజీనామా చేయగా, తాజాగా నందమూరు సచివాలయ పరిధిలో మధిరపాడు, నందమూరు గ్రామాలకు చెందిన 10 మంది వలంటీర్లు శుక్రవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ ఎస్.బసవయ్యకు అందజేశారు.

బాబుతోనే ప్రజాసంక్షేమం



మురళీపురంలో ఇంటింటికీ శంఖారావం కార్యక్రమంలో పార్టీ నాయకులు దయాల రాజేశ్వరరావు, మొవ్వా వెంకటేశ్వరరావు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 12 : ప్రజలకు, రైతులకు సకాలంలో సంక్షేమ ఫలాలు అందించాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, తెలుగురైతు నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్ అన్నారు. తిప్పన గుంట శివారు మురళీపురం, వీరవల్లి శివారు నారాయణపురం టీడీపీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికీ శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని పరిగణలోకి తీసుకుని గన్న వరం నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు సైకిల్ గుర్తుపై, బందరు పార్లమెంట్ జనసేన కూటమి అభ్యర్థి బాలశౌరికి గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. మురళీపురంలో పార్టీ నాయకులు మొవ్వా వెంకటేశ్వరరావు, సాయిల నాగేశ్వరరావు, కాకాని సాంబశివరావు, గాలంకి రాకేష్, కనగాల అప్పారావు పాల్గొన్నారు. నారాయణపురంలో అమృతపల్లి సూర్యనారాయణ, మండాది రవీంద్ర, లంక అజయ్‌కుమార్, కలపాల రాజాబాబు, తలారి రవికుమార్, మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ : రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడి టీడీపీ, బీజేపీ, జనసేన ఆధ్వర్యం లో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు మద్దతు పలకాలని టీడీపీ బాపులపాడు మండల మాజీ అధ్యక్షుడు వీరమాచనేని సత్యప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హనుమాన్‌జంక్షన్ టీడీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామంలోని పలు వార్డుల్లో ఇంటింటికి ప్రజాగళం కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిని బలపరుస్తూ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావును గెలిపించాలని అభ్యర్థించారు. వడ్డిల్లి లక్ష్మీ, వీరమాచనేని బుజ్జి, గార్లపాటి రాజేశ్వరరావు, యార్లగడ్డ సత్య నారా యణ, చెరుకూరి హరికృష్ణ, కడవకొల్లు రాజేష్, తాడిశెట్టి శ్రీను, గుమ్మడి శేషగిరిరావు, పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
© 99854 11868, 99854 85777, 99854 11733, 99854 09286, 99854 09587

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
సర్క్యులేషన్ మేనేజర్ 9985411604, డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

WANTED

» రాజేంద్ర క్యాపిటల్ ప్రాజెక్ట్, ఇన్నర్ రింగ్‌రోడ్ విజయవాడ ఆఫీస్‌లో వర్క్ చేయుటకు అనుభవం కలిగిన లేడి టెలికాలర్-1, ఆఫీస్ అసిస్టెంట్-1, డెలివరి బాయ్-1 కావలెను. సంప్ర: 95534 69966 AJB-31

» విజయవాడ, కానూరు, న్యూ ఆటోనగర్‌లో రూఫింగ్ మెటీరియల్ హోల్‌సేల్ షాపు నందు పనిచేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. సంప్ర : 95422 23449 AJB-32

» టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ బ్యాంక్ అనుబంధ సంస్థలో కావలెను. Sal + Inc. 40 వేలు. వ : 30 - 70 Yrs. Q: 10th +, రిటైర్డ్, వ్యాపారస్తులు, RMP డాక్టర్స్, గృహిణులు, మార్కెటింగ్‌కు ప్రాధాన్యత. సెల్ : 98499 83857, 92474 51016 AJB-8

» Wanted Supervizers - Age : 40 yrs and English Teachers - Age: 45 Yrs. Work Location : India & Abroad. Contact : 91210 57233 AJB -13

» SOUS CHEF for Newly Opening Multi - Cuisine Restaurant in VIJAYAWADA, AP (South Indian, Chinese & Continental). Exp: 8 + Years, Qual: Degree, Resume : m3344b@gmail.com AJB-182035

REAL ESTATE

» Ready to occupy 1/2 acre gated converted ekhata 15 fully furnished rooms garden 9Cr, Nandi Hills Road, Bengaluru. Ph: 9677002197 AJB -182075

PLOT FOR SALE

» VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్ చ.గ. 1,900/- నుండి 18,500/- సంప్ర : 97033 13505 AJB-10

» పోరంకి, NTR గార్డెన్స్ దగ్గర RS No. 237 / 4 నందు 60 సెంట్లు భూమి అమ్మకం. సెంటు 5,00,000/- రూ. లకే అమ్మకమునకు కలదు. సంప్ర: 81429 75999 AJB-3251

వరుడు కావలెను

9392192193. AJO-183908

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - పిడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి ఆదివారం - వేగవంతమైన ఫలితం
రూ. 290/-
30% EXTRA

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	140, 149, 160
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ.3.96



పెడనలో హెలిప్యాడ్‌కు స్థల పరిశీలన

పెడన : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఈనెల 17న పెడన నియోజక వర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు మచిలీపట్నం రోడ్డులోని స్థలాన్ని కూటమి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బొడ్డు వేణుగోపాలరావు శుక్రవారం పరిశీలించారు. వెంకట నగేష్, యక్కల శ్యామలయ్య, శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.



జొన్నలవారిమోడిలో కొల్లు రవీంద్రకు హారతి పడుతున్న మహిళలు



మోపిదేవిలో ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి బుద్ధప్రసాద్



కూచిపూడిలో ప్రచారం చేస్తున్న వర్ల కుమార్‌రాజా



గుడిదిబ్బలో కాగిత కృష్ణప్రసాద్ ప్రచారం

జగన్‌ను నమ్మి మరోసారి మోసపోవద్దు

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 12 : అవినీతి, అక్రమాల వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేద్దామని అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర అన్నారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారం లోకి రాగానే గ్రామాల్లో ఇంటింటికీ కుళాయిలు వేసి తాగునీరు అందిస్తామన్నారు. బందరు మండలం తాళ్లపాలెం, జొన్నలవారి మోడి గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి తనయుడు వల్లభనేని అనుదీప్, తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, రూరల్ పార్టీ అధ్యక్షుడు కుంచే నాని, మాజీ జడ్పిటీసీ లంకే నారాయణ ప్రసాద్ ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలను కొల్లు రవీంద్ర వివరించారు. గ్రామ ప్రజలు సమస్యలను కొల్లు రవీంద్రకు వివరించారు. అనంతరం తాళ్ళపాలెం గ్రామంలో కొల్లు రవీంద్ర పర్యటించారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పేర్ని నాని , జగన్‌మోహన రెడ్డి ఒక్క అవకాశం ఇవ్వాలంటూ ప్రభుత్వ ఆస్తులను దోచుకున్నారన్నారు. పేర్ని నాని బందరును గంజాయి కేంద్రంగా మార్చేశాడని విమర్శించారు. పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి తనయుడు వల్లభనేని అనుదీప్, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర తనయుడు కొల్లు పునీత్ శుక్రవారం కొత్త పల్లెతుమ్మలపాలెం(కె.పి.టి పాలెం)లో పర్యటించారు. వల్లభనేని బాలశౌరికి జనసేనకు గ్లాసు గుర్తుపై ఒక ఓటు, ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్రకు సైకిల్‌పై ఓటు వేయాలంటూ కరపత్రాలు పంచి పెట్టారు. పెదయాదర గ్రామ సర్పంచ్, జనసేన నాయకుడు గల్లా తిమోతి పాల్గొన్నారు.

మోపిదేవిలో జనసంకల్ప ప్రచార యాత్ర ప్రారంభం

మోపిదేవి : ఎంపీ, ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థుల విజయం కోరుతూ జనసంకల్ప ప్రచార యాత్రను శుక్రవారం మోపిదేవిలో ప్రారంభించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మోపిదేవిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జనసేన తరఫున పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులు మండలి బుద్ధప్రసాద్, వల్లభనేని బాలశౌరి మోపిదేవిలో ఇంటింటికి, వ్యాపార సముదాయాల వద్దకు వెళ్లి టీడీపీ, జనసేన పార్టీలు చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలు అందించి ప్రచారం నిర్వహించారు. జనసేన, టీడీపీ మండల పార్టీల అధ్యక్షులు నడకుదుటి జనార్దనరావు, పూషడపు రత్నగోపాల్ పాల్గొన్నారు.



వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

మచిలీపట్నం టౌన్ : రాష్ట్రంలో అరాచక పాలనకు అంతమొందించి స్వచ్ఛ పాలనకు ఓటు వేసేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని మాజీ మంత్రి, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ పిలుపునిచ్చారు. బందరు మండలం సత్రవపాలెంలో శుక్రవారం రాత్రి సత్రవపాలెంలో వెంకట నారాయణ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, మరోసారి పేర్ని నాని మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.

సమన్వయంతో పనిచేయాలి : బాలశౌరి

మచిలీపట్నం టౌన్ : టీడీపీ, బీజేపీ నాయకులను కలుపుకుని సమన్వయంతో పనిచేయాలని జనసేన నాయకులకు ఎంపీ, ఉమ్మడి మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలశౌరి పిలుపు నిచ్చారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ కార్యాలయంలో జనసేన నాయకులతో శుక్రవారం వ్యూహాత్మక సమావేశం జరిగింది. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, నగర అధ్యక్షుడు గడ్డం రాజు, నాయకులు అక్కల రామ్మోహనరావు, టి.పార్వతి, పంచకర్ల సందీప్, పాపారావు, శంకర్, అజయ్ శర్మ, రాగూర్ పాల్గొన్నారు.



వ్యూహాత్మక సమావేశంలో బాలశౌరి, రామకృష్ణ

నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతా : వర్ల

పామర్రు : నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిందుకు తనకు ఒక అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా కోరారు. మండల పరిధిలోని జమీగోల్వేపల్లిలో శుక్రవారం ప్రజాగళం పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. వల్లూరిపల్లి గణేష్, కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, ఈడే నాని, వల్లభనేని వెంకటరత్నం, తుమ్మలప్రసాద్, మన్నెం జోజిబాబు, నిమ్మగడ్డ సుధాకర్, కాటూరి శ్రీనివాసరావు, దాలిపర్తి ప్రసాద్ ,కేదారాశిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్ల కుమార్ రాజాను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి విశ్రమ శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జిల్లా మహిళ ప్రతినిధి మైనేని ఇందిర, తెలుగు మహిళలు పాల్గొన్నారు. **కూచిపూడి** : జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం కూచిపూడిలో కూటమి నేతలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నన్నపనేని వీరేంద్ర, తాడిశెట్టి నరేష్, లింగమనేని రామలింగేశ్వరరావు, వీరంకి తులసీదాస్, చలమలశెట్టి శ్రీనివాసరావు, తాతా ప్రభాకర్ రావు, యద్దనపూడి రాగశేఖర్, అయ్యంకి జయ రాజు, బి.అశోక్ కుమార్ పాల్గొన్నారు.

గుడిదిబ్బలో కాగిత ప్రచారం

కృత్తివెన్ను : జగన్ పాలనలో ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని పెడన నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. కృత్తివెన్ను పంచాయతీ గుడిదిబ్బ, పల్లెపాలెం గ్రామాల్లో శుక్రవారం ఆయన ప్రచారం నిర్వహించారు. నిరుద్యోగ యువతను మోసం చేసిన ఘనత జగన్‌దేనన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వెంట్రప్రగడలో వర్ల విశ్రమ ప్రచారం

పెదపారుపూడి : పల్లెలు అభివృద్ధి టీడీపీ వల్లే సాధ్యమవుతుందని వర్ల కుమార్ రాజా సతీమణి వర్ల విశ్రమ అన్నారు. వెంట్రప్రగడ పెద్ద దళితవాడలో వర్ల కుమార్ రాజా గెలుపు కోసం శుక్రవారం ఆమె ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి అభ్యర్థి వర్ల కుమార్ రాజాను, ఎంపీగా పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థి బాలశౌరిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చలసాని రమేష్ చౌదరి, కూచిపూడి సుబ్బయ్య, గొరిపర్తి రవికుమార్, మైనేని ఇందిరా, కూచిపూడి జ్యోతి, చలసాని దివ్య, యార్లగడ్డ లక్ష్మీ, నత్త వాణి పాల్గొన్నారు.



బుద్ధప్రసాద్ సతీమణి ఇంటింటి ప్రచారం

అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న మండలి బుద్ధప్రసాద్, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం బుద్ధప్రసాద్ సతీమణి మండలి విజయలక్ష్మి ఇంటింటి ప్రచారం చేశారు. విజయలక్ష్మి, ఆమె కుమార్తె కృష్ణప్రభ, కోడలు సాయి సుప్రియ జనసేన, టీడీపీ నేతలతో కలసి అవనిగడ్డలో ఇంటింటి ప్రచారం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి ప్రభుత్వం రావాలని విజయలక్ష్మి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు.

బీజేపీ నాయకులతో ఆత్మీయ సమావేశం

మోపిదేవి : కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి రావటం ద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మండలి బుద్ధప్రసాద్, వల్లభనేని బాలశౌరి తెలిపారు. చిరువోలు గ్రామంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చిరువోలు బుచ్చిరాజు ఆధ్వర్యంలో ఆత్మీయ పరిచయ కార్యక్రమం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజా ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను బాలశౌరి, బుద్ధప్రసాద్‌లకు పరిచయం చేశారు.

శివాలయానికి రూ.1,01,116 విరాళం



కోడూరు : కోడూరులో పునర్నిర్మాణం చేపట్టిన శివరామ కృష్ణ క్షేత్రానికి (శివాలయానికి) పసుపులేటి రాము దంపతులు రూ.1,01,116 విరాళం ఆలయ నిర్వాహకులకు శుక్రవారం అందజేశారు. అన్నం వెంకట సుబ్బారావు, బూరగడ్డ హరినాథ్ బాబు, జూపూడి సుభాష్ చంద్రబోస్, తూనుగుంట్ల మహేష్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత నేడు

పమిడిముక్కల : సబ్‌స్టేషన్ల లైన్లకు మరమ్మతుల నేపథ్యంలో పమిడిముక్కల, కృష్ణాపురం సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 7 నుంచి 9గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏపీసీపీడీసీఎల్ ఈఈ ఎం. భాస్కర రావు శుక్రవారం తెలిపారు.





విజయవాడ : స్వర్ణమల్టీప్లెక్స్	మచిలీపట్నం : శ్రీరామరాజు
విజయవాడ : జి3రాజ్‌యువరాజ్	గుడివాడ : ABR సినిమాస్
విజయవాడ : ఊర్వశి INOX	గుడ్లవల్లేరు : రామకృష్ణ
విజయవాడ : మిరాజ్ సినిమాస్	ముదినేపల్లి : పూర్ణిమ
ఎం.జి.రోడ్డు : లైలా INOX	కైకలూరు : మాగంటి
లబ్బీపేట : పివిపి సినీపోలీస్	బంటుమిల్లి : శ్రీదుర్గామహల్
లబ్బీపేట : పివిఆర్ సినిమాస్	లక్ష్మీపురం : అంజనసినీమ్యాక్స్
బెంజిసర్కిల్ : క్యాపిటల్‌సినిమాస్	గన్నవరం : శాంతి
పటమట : LEPL INOX	తేలప్రోలు : రామ్‌గోపాల్
అశోక్‌నగర్ : పవర్‌సినీపోలీస్	హనుమాన్‌జంక్షన్ : శ్రీకృష్ణాటాకీస్
బస్‌టాండ్ : సౌమ్య	నూజివీడు : సత్యనారాయణకాంప్లెక్స్
భవానీపురం : స్వాతి	ఆగిరిపల్లి : అనుడీలక్స్
పాయకాపురం : తారాస్క్రీన్స్	ఇబ్రహీంపట్నం : బాలాజీవికావియా
కానూరు : శ్రీవిజయలక్ష్మి	కొండపల్లి : శివకృష్ణ
పోరంకి : శ్రీవెంకటకృష్ణ	కంచికచర్ల : శ్రీనివాస
కంకిపాడు : శ్రీవిజయలక్ష్మి	నందిగామ : లక్ష్మీప్రసన్న
ఉయ్యూరు : దీపక్‌మహల్	జగ్గయ్యపేట : జి3కమల
పామర్రు : గగన్‌మహల్	వత్సవాయి : వెంకటేశ్వర
కూచిపూడి : సత్యసాయి	మైలవరం : సంఘమిత్రకాంప్లెక్స్
చల్లపల్లి : సాగర్	తిరువూరు : శ్రీకృష్ణాటాకీస్
అవనిగడ్డ : వెంకటేశ్వర	విస్సన్నపేట : వెంకటేశ్వర
పెడన : శ్రీకృష్ణతులసి	గంపలగూడెం : రామమోహన్

Dheeraj Mogilineni Entertainment LLP release

మోపిదేవి గురుకుల కళాశాలలో నూరుశాతం ఉత్తీర్ణత

మోపిదేవి : ఇంటర్మీడియట్ పరీక్షల్లో మోపిదేవి బీసీ బాలుర గురుకుల కళాశాలలో నూరుశాతం ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.వీర రవి తెలిపారు. రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 34 మంది పరీక్షలకు హాజరు కాగా, 34 మంది ఉత్తీర్ణులయ్యారు. **గుడివాడ రూరల్** : మోటూరు గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు 82 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం 73 మందికి 59 మంది, రెండో సంవత్సరం 72 మందికి 59 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. **చల్లపల్లి** : నారాయణరావు నగర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకులం సీనియర్ ఇంటర్‌లో 92 శాతం, జూనియర్ ఇంటర్‌లో 87.5 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వచ్చినట్లు ప్రిన్సిపాల్ పైడిపాముల అరుణకుమారి తెలిపారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన స్టార్ కళాశాల విద్యార్థులు

స్టార్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

మచిలీపట్నం టౌన్ : పట్టణంలోని స్టార్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో బి. శర్వాణి 988, బైపీసీలో వి. జయశ్రీ 979, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో అబ్దుల్ కౌసర్ 463, కె.కిరణ్మయి 463, నీలిమ 463 మార్కులు సాధించారు. విజేతలను కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ ఎం.ఎల్. ఆదిత్య, ఎం. చంద్రశేఖర్, అకడమిక్ డైరెక్టర్లు ఎన్.వి. కృష్ణారావు, మేనేజింగ్ డైరెక్టర్ అయ్యప్ప స్వామి, అకడమిక్ మెంబర్ శ్రీరామ్ అభినందించారు పద్మావతి మహిళా హిందూ జూనియర్ కళాశాలలో సెకండియర్ విద్యార్థులు 84 శాతం, ఫస్టియర్‌లో 77 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ దామోదర్ తెలిపారు.

చల్లపల్లి విజయ జూనియర్ కళాశాల..

చల్లపల్లి : ఇంటర్ ఫలితాల్లో విజయ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో జూనియర్ కళాశాల టాపర్‌గా బాస జ్యోత్స్న ఎంపీసీలో 470 మార్కులకు 464 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో కొడాలి తేజస్వి ఎంపీసీలో 1000 మార్కులకు 989 మార్కులు సాధించారు. కళాశాల యాజ మాన్యం, అధ్యాపకులు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. ఇంటర్ ఫలితాల్లో విజయ క్రాంతి కళాశాల విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాల్లో అవనిగడ్డ లావణ్య శ్రీ 470కి 464, గూడవల్లి దివ్య 461, సిఈసి విభాగంలో దావు సంధ్య 500 మార్కులకు 479, బోలెం మానస 478, మట్ట శ్రీవల్లి 477 మార్కులు సాధించారు. రెండో సంవత్సరం ఫలితాల్లో నడకుదిటి నవ్య 988 మార్కులు, కొలుసు తేజస్వీ రమ్య 987, తుటారం పావని 987, సీసీఈ విభాగంలో మదునూరి సహస్ర 965 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ దుట్టా శివరామప్రసాద్ తెలిపారు.

మామ గెలుపు కోసం అల్లుడు ప్రచారం

గుడివాడ : ఎన్నికల రణరంగంలో బరిలోకి దిగిన మామ గెలుపు కోసం అల్లుడు ప్రచారం జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము గెలుపు కోసం ఆయన పెద్ద అల్లుడు పిన్నమనేని ప్రతాప్ మండుటెండను సైతం లెక్కజేయకుండా ప్రచారంలో పాల్గొని శ్రేణుల్లో జోష్ నింపుతున్నారు. ఏలూరురోడ్డులోని బైపాస్ రోడ్డు నుంచి పట్టణంలోని మార్కెట్ సెంటర్ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నెరుసు కాశీ విశ్వనాద్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గోవాడ శివ, తెలుగు యువత నున్న పృథ్వితేజ్, కొల్లిపర పవన్, ఆదిత్య, యక్కలి మణిదీప్, లోయ విజయ్, సూరపనేని వంశీ, ఆలమూరి సాయి, వినయ్, శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



వెనిగండ్ల రాము విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేస్తున్న అల్లుడు పిన్నమనేని ప్రతాప్

మృదంగ విద్వాంసురాలు సుమతికి సత్కారం



పెడన రూరల్ : నందమూరు వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతి ప్రదర్శనలు అలరించాయి. ప్రముఖ మృదంగ విద్వాంసురాలు పద్మశ్రీ దండమూడి సుమతి రామ్మోహనరావు ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం దండమూడి సుమతిని ఘనంగా సత్కరించారు. కళాశాల చైర్మన్ గుడివాడ మెహర్ ప్రసాద్, కార్యదర్శి తాడేపల్లి మెహర్‌బాబా, కరస్పాండెంట్ కాకి కుమార్‌బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ దోసపాటి బాబా, తమ్మన సాయి, ప్రిన్సిపల్ బిఆర్ఎస్ రెడ్డి, ప్రసాద్, అనిల్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చనలు

మోపిదేవి : పెదకళ్లేపల్లి కోదండ రామాలయం వద్ద టీటీడీ, హిందూ ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు జరిపారు. 70 మంది మహిళలు పాల్గొన్నారు. మహిళలకు టీటీడీ ప్రసాదం, లాకెట్‌లను అందజేశారు. టీటీడీ జిల్లా కో-ఆర్డినేటర్ సివి.కె.ప్రసాద్, ధర్మాచార్యులు జి.వీరాంజనేయులు, అన్నపరెడ్డి కృష్ణ, కేతరాజు నాగరాజు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కుమార్‌రాజా సోదరుడు చాణక్య ప్రచారం



మేడూరు(పమిడిముక్కల) : అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా సోదరుడు వర్ల చాణక్య అన్నారు. కుమార్ రాజా విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం మేడూరు పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ తో అన్నివర్గాల మహిళలకు మేలు జరుగుతుందన్నారు. రాజులపాటి శ్రీనివాసరావు, కార్యదర్శి కొల్లూరి బాబ్జి, పార్టీ గ్రామ అధ్యక్షుడు వెంకటస్వామి, విల్సన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యామశాస్త్రి జయంత్యుత్సవం



హరికథా గానం చేస్తున్న ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి

గుడివాడ : శ్యామకృష్ణ గానసభ, త్యాగ బ్రహ్మ వైభవ్ ప్రకాశసభసంయుక్త ఆధ్వర్యంలో ఉపద్రష్ట వెంకటశాస్త్రి వారి బ్రాహ్మణ సత్రంలో శ్యామశాస్త్రి 262వ జయంత్యుత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత శోభయాత్ర, నిర్వహించారు. ప్రముఖ హరికథకులు వాచస్పతి ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి 'శ్రీకామాక్షి వైభవం' హరికథా గానం ఆకట్టుకుంది. వయోలిన్ పై చావలి శ్రీనివాస్, మృదంగంపై కందుల అనీల్‌కుమార్ వాద్య సహకారాన్ని అందించారు. కళాకారులను కావూరి శ్రీధర్, ఉపద్రష్ట రామస్వామి, నారాయణం భానుగోపాల్ ఘనంగా సత్కరించారు.

మిత్రుడికి చైల్డ్‌హుడ్ గ్రూప్ సాయం



అవనిగడ్డ రూరల్ : చైల్డ్ హుడ్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడైన గంటా శ్రీనివాసరావుకు మిత్రబృందం చేయూతనందించింది. గంటా శ్రీనివాసరావు వ్యాపార రీత్యా పలు ప్రాంతాల్లో తిరుగుతుంటారు. బైపాస్ సర్జరీ చేయించుకుని చికిత్స పొందిన అనంతరం విజయవాడలోని తన నివాసానికి రావటంతో శుక్రవారం గ్రూపు అధ్యక్షుడు మత్తి శ్రీనివాసరావు, సెక్రటరీ దివి లీలా కృష్ణప్రసాద్, కమ్మిలి ప్రసాద్, రాజేష్ తదితరులు శ్రీనును పరామర్శించి లక్ష రూపాయల సాయమందించారు.

వలంటీర్లు రాజీనామా చేయొద్దు : యలవర్తి

గుడివాడ : వైసీపీ నాయకుల మాటలు నమ్మి వార్డు వలంటీర్లు ఎవ్వరూ రాజీనామాలు చేయవద్దని, ఎన్నికల అయ్యే వరకు రాజకీయంగా వాడుకుని వదిలేస్తారని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. టీడీపీ కార్యాలయం(ప్రజావేదిక)లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి అధికారంలోకి రాగానే వలంటీర్‌లకు గౌరవ వేతనంగా రూ.10వేలు ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. దింట్యాల రాంబాబు, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, పొట్లూరి కృష్ణారావు, బాలసాని భవాని తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

WANTED

» టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ బ్యాంక్ అనుబంధ సంస్థలో కావలెను. Sal + Inc. 40 వేలు. వ : 30 - 70 Yrs. Q: 10th +, రిటైర్డ్, వ్యాపారస్తులు, RMP డాక్టర్స్, గృహిణులు, మార్కెటింగ్‌కు ప్రాధాన్యత. సెల్ : 98499 83857, 92474 51016

AJB-8

» SOUS CHEF for Newly Opening Multi - Cuisine Restaurant in VIJAYAWADA, AP (South Indian, Chinese & Continental). Exp: 8 + Years, Qual Degree, Resume : m3344b@gmail.com

AJB-182035

PLOT FOR SALE

» VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్ చ.గ. 1,900/- నుండి 18,500/- సంప్ర : 97033 13505

AJB-10

REAL ESTATE

» Ready to occupy 1/2 acre gated converted ekhata 15 fully furnished rooms garden 9Cr, Nandi Hills Road, Bengaluru. Ph: 9677002197

AJB -182075

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166

మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737